# సిబ్బందికి శిక్షణ అభినందనీయం



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

**ఆర్టీసీకాలనీ:** రాష్ట్రంలో తొలిసారిగా ఇంజినీరింగ్ కళాశాలల ల్యాబ్ స్టాఫ్‌కు స్వల్పకాలిక కోర్సులను ప్రవేశపెట్టి, దిగ్విజయంగా పూర్తిచేయడం గొప్ప విషయమని రాష్ట్ర సాంకేతిక విద్యా కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రామంతాపూర్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్‌డీసీ ఆధ్వర్యంలో శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలల ల్యాబ్ స్టాఫ్‌కు డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మైక్రోప్రాసెసర్, మైక్రోకంట్రోలర్ తదితర స్వల్పకాలిక కోర్సులలో ఈసీఈ, ఈసీఎం, ఈఈఈ, సీఎస్ఈ, ఐటీ అంశాల్లో శిక్షణనిచ్చారు. శిక్షణ పూర్తయిన సందర్భంగా ముగింపు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాసప్రసాద్, డా. విద్యాసాగర్ పాల్గొన్నారు.